సృజన కంబైన్స్

తొలిరేయి గడిచింది



నిర్మాత: M. గోపాలకృష్ణారెడ్డి దర్శకత్వం: K. S. రామిరెడ్డి B.Sc., D.C.

పూర్ణా రిలీజ్



తా రా గ ణ ం

మురళీమోహన్ — జయచిత్ర

నటశేఖర : సత్యనారాయణ

అల్లు రామలింగయ్య - మాడా - రజనీకాంత్ - వాసుదేవరెడ్డి
హెచ్చి ప్రసాద్ - కె. సత్యం - కె. వీరభద్రరావు - సురేష్
బాబురెడ్డి - జగన్మోహనరావు

రమాప్రభ - జయమాలిని - జానకి - సునీత - పి. విజయలక్ష్మి
జి. జయలత - బి.వి. జయలక్ష్మి - మల్లీశ్వరి
ఈశ్వరి - కళ్యాణి

అతిధి నటులు : మోహనబాబు - విజయలలిత మరియు సారధి.

ఈ చిత్రములోని పాటలు H. M. V. రికార్డులలో వినండి

కథ :
ఎ. వి. జగన్మోహనరావు, B. Sc.,

సంగీతం :
స త్యం

నిర్వహణ :
కె. భక్తవత్సలరెడ్డి

సహనిర్మాతలు :
పి. రవీంద్రరెడ్డి,
ఎమ్. భాస్కరరెడ్డి

"తొలిరేయి గడిచింది"

తొలిహాయి రుచి చూపే తొలిరేయికోసం తొలిచూపుల నాటినుంచి ఎదురు చూపులు చూస్తున్న మన కథా నాయకుడికి-

ఎవరూ ఊహించలేనంత విచిత్రంగా తొలిరేయి గడిచింది-

రమేష్ ప్రేమించింది వసంతను.

తాతయ్య పెళ్ళిచేసుకోమని శాసించినది గోవిందయ్య కూతురు జోగులాంబను-

చదువురాదని మిషపెట్టి తప్పించుకోబోతే, వసంతచేతనే జోగులాంబకు యింగ్లీష్ నేర్పించాడు తాతయ్య-

యిక తప్పుతుందా పెళ్ళి? తప్పలేదు!

జోగులాంబ పెళ్ళికూతురయింది. రమేష్ పెండ్లికొడుకు! గానీ....

శోభనం జరిగింది వసంతతో!

మరి జోగులాంబ ఏమైంది? అదో మిస్టరీ!

ఏవేళకు ఏచోట, ఎవరెవరికి శోభనం జరగాలని భగవంతుడు సంకల్పిస్తాడో చెప్పలేంకదా? సరే, శోభనం జరిగింది. చలిరేయిలో మంటలు రేపే తొలిరేయి గడిచింది-

ఇది గోవిందయ్యకు సహజంగానే రుచించలేదు. కూతురు మాయమై పోతేపోయింది. కొత్తగా ప్రత్యక్షమైన వసంత సమస్య అయింది- హాయిగా గోవిందయ్య అనుభవించాలనుకున్న ఆస్తిని అప్పనంగా వసంత కొట్టేస్తే తన అప్పులెలా తీర్తాయి ? ఆశలెలా నెరవేర్తాయి ?

"జై శ్రీమత్ సిరిసంపద బాబా ఫట్!"
అంటూ గోవిందయ్యతో చేతులు కలిపాడొక దూరపు వారసుడు-

చిట్టిబాబు.

చిట్టిబాబు గొప్ప భక్తిపరుడు, భజనపరుడు- యాగాలూ, యజ్ఞాలు, చెయ్యగలడు. కాబట్టి వసంత, రమేష్ అపోహల్లో కాపురం చేస్తున్నట్టు పసిగట్టి, అగ్నికి ఆజ్యం పోశాడు.

రగులుకున్న ఆ మంటల్లో రమేష్ యజ్ఞపశువులా బలిఅయిపోయాడు- విషం కలిపిన పాలు చేజేతులా భర్తకు యిచ్చింది వసంత !

గట్టి ప్రాణం కనక రమేష్ బ్రతికినా, చిట్టిబాబు సలహాతో భార్యను మాత్రం బహిష్కరించాడు-

ఈ అదును చూసుకుని రమేష్‌ను ఒకరౌడీచేత చంపించి, నేరం వసంత మీదకు నెడ్తే ఎవరుమాత్రం నమ్మరు ?

అన్నీ చిట్టిబాబు అనుకున్నట్టుగానే జరిగాయి ! గానీ, రౌడీవాడు రమేష్‌ని కత్తితో పొడిచి శవాన్ని వసంత గదిలోకి చేరవేస్తుండగా కథ అడ్డం తిరిగింది-

ఇంతకీ ....
ఆ పొడవ వచ్చిన రౌడీ వాడెవడు ?
జోగులాంబ మిస్టరీకి రౌడీవాడి హిస్టరీ జవాబు చెప్తుంది-
మరి. తొలిరేయి గడిచిందా ? చూడండి ! ....

పాట నెం. 1

రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు : పి. సుశీల,

యస్.పి. బాలసుబ్రమణ్యం

రమేష్ : ఈ తీయని వేళ నా ఊహలలోన
మల్లెలు విరిసె – తేనెలు కురిసె
జల జల జల జల ॥ఈ తీయని॥

రమేష్ : నీలమేఘమాలికలోన
నీ కురులూగెనులే
పైరగాలి ఊయలలోన
నీ మది పాడెనులే

వసంత : నా మదిలోని రాగిణులన్నీ
నీకై మ్రోగెనులే ॥ఈ తీయని॥

వసంత : లేత లేత కోరికలన్నీ
పూచెను పరువాలై
దాచలేని భావనలన్నీ
లేచెను కెరటాలై

రమేష్ : కన్నులలోన కలకలలాడే
కలలే కిరణాలై ॥ఈ తీయని॥

పాట నెం. 2

రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, రమోల

టీచర్ : గుడ్ అంటే మంచిది
బ్యాడ్ అంటే చెడ్డది
గుడ్ అండ్ బ్యాడ్
మంచి చెడు – తెలుసుకునేందుకే చదువుకునేది ॥గుడ్॥

టీచర్ : No ! No ! No !
రీడ్ వైల్ యూ రీడ్
ప్లే వైల్ యూ ప్లే

జోగులాంబ అంటే ? ....

టీచర్ : ఆడే వేళకు ఆడాలి
చదివే వేళకు చదవాలి
ఆరోగ్యం విజ్ఞానం
చెట్టాపట్టగ పెరగాలి ॥గుడ్॥

జోగు : టీచర్ ! టీచర్ ! అ యామ్ యూ .... ?

టీచర్ : నో ! నో ! ఆమ్ ఐ లైక్ యూ అని అడగాలి।
ఒకరిలా ఉండాలని ఎన్నడు అనుకోకు
అనుసరించవచ్చును గాని అనుకరించకు

నువ్వు నువ్వుగానే కనబడు
నీ కాళ్ళమీదే నిలబడు
అందమైనా చందమైనా
నీకు నీవనే పేరుబడు ॥గుడ్ అంటే॥

జోగు : టీచర్ ! టీచర్ !
ఎవర్నయినా ప్రేమించారా ?
పెళ్ళి చేసుకుంటారా ?

టీచర్ : పెళ్ళి.... ప్రేమా ?
పెళ్ళి దేవుడు ముడివేసేది
ప్రేమ మనుషులు తలపోసేది
ప్రేమకు పెళ్ళి లక్ష్యంకాదు
పెళ్ళికి ప్రేమ సాక్ష్యంకాదు.

జోగు : టీచర్ ! వాట్ డు యూ మీన్ ....?

టీచర్ : ఐమీన్ లౌ ఈజ్ స్వీట్ బట్
లైఫ్ ఈజ్ స్వీటెర్ ....

జోగు : వండ్రఫుల్ టీచర్ !

టీచర్ : జీవితాన్ని ప్రేమించు
తీయ తీయగా జీవించు
మనుగడ కర్థం సాధించు
మంచిని ఎపుడూ గెలిపించు. ॥గుడ్ అంటే॥

పాట నెం. 3

రచన : డా. దాశరథి

పాడినవారు : పి. సుశీల, జేసుదాస్

రమేష్ : జాబిలి మెరిసెలే
ఆశలు విరిసెలే
తొలిరేయి గడిచినా
ఈ రేయే తొలిరేయి
మనకు ఈ రేయే తొలిరేయి. ||జాబిలి||

రమేష్ : కవ్వించు వెన్నెలరేయి
ఆనాడు వెలవెల బోయె

వసంత : ఊరించు వెన్నెలరేయి
ఈ నాడు కళకళలాడె

రమేష్ : నీ లోని ముస ముసలన్నీ
ఆరాట పరచెను నన్నే
హా.........

ఇద్దరూ : వలపు గెలిచెలే నేటికి ||జాబిలి||

రమేష్ : నీలోని కొంటె తనాలు

వసంత : నీలోని మంచి తనాలు

రమేష్ : జత చేరి విరబూయాలి
మన బాబులో చూడాలి

వసంత : గోపాల బాలుడు తానై
మన ఇంట వర్ధిల్లాలి

రమేష్ : హే........

ఇద్దరూ : బ్రతుకు మధురమై సాగాలి.

పాట నెం. 4

రచన : ఆరుద్ర

పాడినవారు ; యస్. జానకి,

యస్. పి. బాలసుబ్రమణ్యం

బుల్ బుల్: ఇదోరకం, అదోరకం
తలో రకం సొగసులే తనివి తీర్చేను
గాలి ముద్దులు వద్దంటావా ?
వేడి ముద్దులే యిమ్మంటావా ? ॥ఇదోరకం॥

రమేష్ : నా కోసం రానే వచ్చావు
సగం సగం సిగ్గెందుకే
సొగసైన లేత పరువాలు
జిగేల్ జిగేల్ అనిపించవే॥

బుల్ : అహా ! మోహాల దాహాలు అందించనా॥
మురిపాల ఉయ్యాల ఊగించనా॥ ॥ఇదోరకం॥

రమేష్ : లా....లా....లా....లా....లా....
జవరాలు బెట్టు మానాలి
లేదంటే కథ మారేను ॥జవరాలు॥

బుల్ : ఏయ్.... రా !

రమేష్ : మగవాడూ ఎగిరే తూరీగ
మరోపూవు దరి చేరేను ॥మగవాడూ॥

బుల్ : అహా....
సరసాలా సరదాల తేలించనా ?
సరికొత్త రుచిలోన ముంచెత్తనా ?

ఇద్దరూ: ఇదోరకం....అదోరకం....

కాంతి ప్రింటింగ్ ప్రెస్ విజయవాడ-2.

సాంకేతిక నిపుణులు

స్క్రీన్ ప్లే	ఎమ్. డి. సుందర్
మాటలు	గణేశ్ పాత్రో
పాటలు	ఆచార్య ఆత్రేయ, ఆరుద్ర, డా॥ దాశరథి, పద్మశ్రీ డా॥ సి. నారాయణరెడ్డి
నేపథ్యగాయకులు	S. P. బాలసుబ్రహ్మణ్యం, P. సుశీల, K. J. జేసుదాస్, S. జానకి, రమోల
ఛాయాగ్రహణం	కె. రామచంద్రబాబు, B.Sc, D.C.
ఆపరేటివ్ కెమెరామెన్	V.R. ఆనందకుట్టన్, R. సుధాకరరెడ్డి
కళ	వి. భాస్కరరాజు
నృత్యం	ఎన్. తార
కూర్పు	ఎమ్. ఎస్ మణి
దుస్తులు	ఎమ్. కృష్ణారావు
సహాయకులు	ఎస్. గాలిబ్, శ్రీనివాస్, కె. నారాయణ
మేకప్	రమేష్, మూర్తి, వై. ఎస్. విశ్వం, నారాయణ
కేశాలంకరణ	చిన్నస్వామి, శాంతి
స్టిల్స్	ఈశ్వరబాబు (బాబుస్టూడియోస్)
అవుట్‌డోర్ యూనిట్	భువనేశ్వరి సినీసర్వీస్
పబ్లిసిటి డిజైన్స్	రామారావ్ ఆర్ట్స్
ప్రెస్‌రిలేషన్స్	శ్రీనివాస (శరత్ పబ్లిసిటీస్)
పబ్లిసిటీ కన్సల్టెంట్స్	నవరంగ్
ట్రాన్స్‌పోర్టు	రాజన్, సూరి, హరి, ప్రభాకర్
ప్రొడక్షన్ అసిస్టెంట్స్	హుస్సేన్, జమాల్, వెంకటేశ్వర్లు, బసవరాజు, వేలప్పన్, గణేశ్, నాగరాజు
ప్రొడక్షన్ మేనేజర్స్	కె. వీరభద్రరావు, డి. యోగానంద్
ప్రొడక్షన్ ఎక్జిక్యూటివ్	మల్లంపల్లి రామారావు
సహాయ దర్శకులు	D. జగన్నాధరెడ్డి, R.R. షిండే, సూరారెడ్డి
సహకారదర్శకులు	C. వాసుదేవరెడ్డి, B.A.D.C., K. సత్యం



సృజన కంబైన్స్

తొలిరేయి గడిచింది



నిర్మాత: M.గోపాలకృష్ణారెడ్డి దర్శకత్వం: K.S.రామిరెడ్డి B.Sc.,D.C.,

పూర్ణా రిలీజ్

